వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

వైభవంగా వీరభద్రస్వామి కల్యాణం

కురవి, డిసెంబర్ 18: హైదరాబాద్‌లోని కర్మాన్‌ఘాట్‌లో సోమవారం కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణాన్ని అర్చకుడు రెడ్యాల శ్రీనివాస్ అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ పాల్గొని పూజలు చేశారు. తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కురవి ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్లు మేక దామోదర్‌రెడ్డి, బాదావత్ రామునాయక్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్న మహేందర్‌రెడ్డి

చదువుతోనే బంగారు భవిష్యత్

ఇనుగుర్తి, డిసెంబర్ 18: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ఇనుగుర్తి విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపాడు. క్యాక్రమంలో పాఠశాల హెచ్ఎం జే రూపారాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు యాకయ్య, దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో భారతి

ప్రజలకు అవసరమైన మొక్కలు పెంచాలి

నర్సింహులపేట, డిసెంబర్ 18: మండల పరిధి అన్ని గ్రామాల్లోని నర్సరీల్లో ప్రజలకు అవసరమైన మొక్కలు పెంచుతున్నట్లు ఎంపీడీవో బీ భారతి తెలిపారు. సోమవారం మండలంలోని లోక్యతండా జీపీ పరిధిలో నర్సరీని ఆమె పరిశీలించి మాట్లాడారు. నర్సరీల్లోని మట్టిలో సేంద్రియ ఎరువులు, పశువుల కంపోస్టు వాడాలన్నారు. త్వరలో జరిగే సోషల్ ఆడిట్ కోసం రికార్డులను పంచాయతీ కార్యదర్శులు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, వీధులు శుభ్రంగా ఉంచుకొని పారిశుధ్య పనులు చేయాలన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

కురవి, డిసెంబర్ 18: ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు, క్రమబద్ధీకరించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అప్పటి వరకు వారికి సీపీఐ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కరణం రాజన్న, కన్నే వెంకన్న, బూర్గుల కృష్ణ, సంకురి వీరన్న, తాటికొండ బాబు, యేసు, అచ్చమ్మ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

బాలుర విభాగంలో విజేతగా వరంగల్ జట్టు, బాలికల విభాగంలో నిజామాబాద్..

తొర్రూరు, డిసెంబర్ 18: పట్టణంలోని యతిరాజా రావు పార్కులో రెండు రోజులుగా కొనసాగుతున్న అండర్-17 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో వరంగల్ జట్టు విజేతగా నిలువగా, ద్వితీయ స్థానంలో ఆదిలాబాద్, తృతీయ స్థానంలో కరీంనగర్ నిలిచాయి. బాలికల విభాగంలో విజేతగా నిజామాబాద్ జట్టు నిలువగా, రన్నరప్‌గా కరీంనగర్, తృతీయ స్థానంలో వరంగల్ జట్లు నిలిచాయి. విజేతలకు ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర పరిశీలకుడు గంగా మోహన్, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర ప్రతినిధులు ట్రోఫీలు అందజేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పుర్‌లో 2024 జనవరి 2 నుంచి 6వరకు జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు 16 మంది చొప్పున బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర పరిశీలకుడు మోహన్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. ఇవి ఎంతో విలువైనవని, ఉన్నత విద్యనభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింపజేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు ప్రేమ్, జలగం రఘువీర్, శంకరయ్య, ముఖర్జీ, ఉస్మాన్, శ్రీనివాస్, ఆయా జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

బాలుర విభాగంలో విజేతగా ట్రోఫీ అందుకుంటున్న వరంగల్ జట్టు

విజేతగా నిలిచిన నిజామాబాద్ బాలికల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న మోహన్

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

నెల్లికుదురు, డిసెంబర్ 18: బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మునిగలవీడు కాంప్లెక్ హెచ్ఎం స్వప్న అన్నారు. మండలంలోని శ్రీరామగిరిలో కాంప్లెక్స్ సీఆర్పీ ఆసోదు భాస్కర్ రావు బడిబయట పిల్లలను గుర్తించేందుకు సోమవారం నిర్వహించిన ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించి మాట్లాడారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14ఏళ్లలోపు పిల్లలు పాఠశాలల్లో, 14 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు కళాశాలల్లో నమోదై ఉండాన్నారు. ఎవరైనా బడి బయట ఉంటే గుర్తించేందుకు ఈ నెల 11నుంచి జనవరి 11 వరకు విద్యాశాఖ సీఆర్పీలతో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నదని తెలిపారు. గుర్తించిన పిల్లల వివరాలను ప్రభంద్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేస్తున్నారని చెప్పారు. పిల్లలందరూ బడుల్లో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిన్నారులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, వారితో పనిచేయిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

దంతాలపల్లిలో ఇంటింటి సర్వే..

దంతాలపల్లి: బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు సోమవారం ఉపాధాయులు, సీఆర్పీలు ఇంటింటి సర్వే నిర్వహించారు. మండలంలోని కుమ్మరికుంట్లలో సీఆర్పీ మురళీమోహన్, ఉపాధ్యాయుడు రాములు ఆధ్వర్యంలో సర్వే చేసి పిల్లల వివరాలు తెలుసుకున్నారు. బడీడు పిల్లలుంటే మతకు తెలిపి బడిలో చేర్పేంచేలా సహకరించాలని కోరారు.

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో చిన్నారుల వివరాలు తెలుసుకుంటున్న ఉపాధ్యాయులు

గ్యాస్ వినియోగదారుల సమస్య పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రవి

తొర్రూరు, డిసెంబర్ 18: కేవైసీ వేలిముద్ర వేయాలని జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు ప్రజలను ఆఫీసులకు పిలవడం సరికాదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారుల ఇంటికి వెళ్లి కేవైసీ తీసుకునే నిబంధనను ఉల్లంఘిస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ఏజెన్సీలు ఉచితంగా కేవైసీ ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు రూ.500కే సిలిండర్ ఇస్తానన్న వాగ్దానానికి నేటి కేవైసీ తీసుకునే పనికి సంబంధం లేదని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయకుండా సంబంధితశాఖ అధికారులు మౌనం వహించడంతో ప్రజల్లో తీవ్ర గందరగోళం, ఆందోళన నెలకొందన్నారు. అధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీలకు తగు ఆదేశాలు ఇవ్వాలని, లేకపోతే వినియోగదారులతో కలిసి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, శ్రీరాంపుల్లయ్య, వెంకన్న, యాకయ్య, భీమ పాల్గొన్నారు.

దివ్యాంగ బాలికకు వీల్‌చైర్ అందజేత

కురవి, డిసెంబర్ 18: సీరోలు మండల కేంద్రానికి చెందిన దివ్యాంగ బాలిక అంగోత్ ప్రత్యూషకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారులు వీల్‌చైర్ అందజేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఎవరైనా బాల బాలికలు దివ్యాంగులు ఉంటే ఫౌండేషన్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు గంధమల్ల అశోక్, దుగ్గి రమేశ్, కుర్రె శ్రీనివాస్, ఎల్లావుల భూనేవ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికకు వీల్‌చైర్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

కేసముద్రం, డిసెంబర్ 18: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీలు, కూలీలకు వేతనాలు పెంచాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రెండేళ్లకోసారి పెరగాల్సిన మార్కెట్ రేట్లు కాలం పూర్తయినా వేతనాలు పెంచలేదన్నారు. రోజువారీగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మిట్టగడుపుల వెంకన్న, బట్టమేకల రాజు, బండి రాజు, పయ్యావుల అనిల్, లాలు, బూలి, సకినాల ఐలయ్య, బాలు, తురక రాధమ్మ, సాంబలక్ష్మి, తార, నీల, సమ్మక్క, హేమ, రజిత, సరిత, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ, బీహార్ కార్మిక ముఠా నాయకులు సోహన్, చందన్, జోగేందర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యానమ్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని 1). **కొదముల అజయ్‌కుమార్, వయస్సు** : 51సం॥ **లు, వృత్తి** : వ్యాపారం, తండ్రి : జ్ఞానసందరం, 2). **కొదముల శేఖర్ బాబు, వయస్సు** : 44సం॥ **లు, వృత్తి** : వ్యాపారం, తండ్రి : జ్ఞానసందరం,**ఇదువరి నివాసం** :ఇ.నెం.2-3-145/3, సుభాష్ స్ట్రీట్, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వృతహారమనకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

పురపాలక సంఘం డోర్నకల్, మండల, మండల పరిషత్తు డోర్నకల్, జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబు రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల డోర్నకల్ రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 131 మింజుమలే, **డాక్యుమెంట్ నెంబరు : 11769/2023,** లోని భాళీ స్థల విస్తీర్ణము : 150.00 చ॥గ॥ సమము 125.43 చ॥మీ॥ ఇందులో ఎటువంటి కట్టడములు నిర్మాణములు లేని స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : బండిగా అశాలు గారి స్థలము, **పడమర** : కొదముల సత్యావతి గారి స్థలము, **ఉత్తరం** : మిషన్ కాంపౌండ్ గోడ, **దక్షిణము** : ప్రహోజుడు రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542